విశాలాంధ్ర

ప్రకాశం

బాపట్ల

శనివారం 06 జనవరి 2024 8 పేజీలు

బాబు సభ సక్సెస్

- లక్షలాదిగా తరలివచ్చిన టీడీపీ శ్రేణులు
- సత్తా చాటిన ఉగ్ర
- ఆరు గ్యారెంటీలతో ఎన్నికల శంఖారావాన్ని పూరించిన చంద్రబాబు
- కనిగిరిలో ట్రిపుల్ ఐటి, నిమ్జ్
- ఒంగోలులో బాలినేని అడ్రస్ గల్లంతు
- యర్రగొండపాలెంకు పనికిరాని మంత్రి కొండెపికా
- మార్కాపురం ఎమ్మెల్యే చోటా నయీం
- బుర్ర మధుసూదన్ కాదు మనీ సూధన్
- వైసీపీలో ఎమ్మెల్యే, ఎంపీ టిక్కెట్లు కావాలంటే చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌ను తిట్టాలంటూ కండీషన్లు
- వైసీపీపై నిప్పులు చెరిగిన చంద్రబాబు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : రా కదిలి రా... పేరుతో ఒంగోలు పార్లమెంట్ పరిధిలో కనిగిరిలో ప్రారంభించిన ఎన్నికల సమర శంఖారావం సభ విజయవంతమైంది. ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని టీడీపీ శ్రేణులు లక్షలాది మంది వచ్చి కనిగిరిలో కదం తొక్కారు. ఎటు చూసిన పసుపు మయం అయ్యింది. సభను విజయవంతం చేయడంలో కనిగిరి టీడీపీ ఇన్‌చార్జి ఉగ్రనరసింహారెడ్డి సక్సెస్ అయ్యారు. బాబు ఉపన్యాసంలో స్థానిక సమస్యలపై ప్రస్తావిస్తూ జిల్లాకు చెందిన వైసీపీ నేతలపై చురకలు వేస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ సాగిన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. తెలుగుదేశం పార్టీ కేడర్‌లో నూతన ఉత్తేజాన్ని నింపే విధంగా కనిగిరిలో నిర్వహించిన సమర శంఖారావం బహిరంగ సభ విజయవంతమైంది.

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలను చంద్రబాబు ప్రకటించారు. ముందుగా స్థానిక సమస్యలను కూడా ప్రస్తావిస్తూ దానికి ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ కాదని మనీ సూధన్ అని



వ్యాఖ్యానించారు. యర్రగొండపాలెం ఎమ్మెల్యే మంత్రి ఆదిమూలపు సురేష్‌ను కొండేపికి పంపిస్తే మంచోడైపోతాడా.. ఒక ఊరిలో ఉన్న చెత్తను మరో ఊరిలో వేస్తే చెత్త చెత్త కాకుండా పోతుందా అని ప్రశ్నించారు. మార్కాపురం ఎమ్మెల్యే ఆయన తమ్ముడు చోటా నయీంలుగా మారి భూములను దోచుకున్నారని తెలిపారు. మరో పక్క గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఎన్నికల్లో పోటీ చేయను మహా ప్రభో అంటూ పక్కకెళ్లే పరిస్థితిని జగన్మోహన్‌రెడ్డి తీసుకొచ్చారని తెలపగా జిల్లా అంతా నాదే అని చెప్పుకునే బాలినేనికి అడ్రస్ గల్లంతయిందని వ్యాఖ్యానించారు. మరోపక్క వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలకు టిక్కెట్లు కావాలంటే లోకేష్‌ను, పవన్ కళ్యాణ్‌ను తిట్టాలని కండీషన్లు పెడుతున్నారని తెలిపారు. నా జీవితంలో ఎప్పుడూ బాధపడలేదని నా భార్యను అసెంబ్లీలో తిట్టిన రోజు మిగతా 2 లో ...

నాటుసారా అక్రమమద్యంపై ముమ్మర దాడులు

- 104 కేసుల్లో 107 మంది అరెస్టు
- మీడియాతో బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో నాటుసారా అక్రమ మద్యం స్థావరాలపై ముమ్మర దాడులు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. గత 10 రోజులుగా జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లో పరిధిలలో పోలీస్, సేబ్ అధికారులు నిర్వహించిన ఆకస్మిక దాడులలో సీజ్ చేయబడిన అక్రమ మద్యం కేసుల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అక్రమ మద్యం, నాటుసారా తయారీ క్రయ విక్రయాలకు పాల్పడిన, నిల్వ చేసిన, విక్రించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిసెంబర్ 27 వ తేదీ నుండి అక్రమ మద్యానికి సంబంధించి మొత్తం 80 కేసులలో 83 మంది ముద్దాయిలను అరెస్టు చేసి రూ.1,86 లక్షల విలువ గల 306.15 లీటర్ల మద్యాన్ని సీజ్ చేశామన్నారు. జిల్లా సెబ్ అధికారులు 24 కేసులలో మిగతా 2 లో ...

దర్శి పోలీస్ స్టేషన్ వద్ద యువకుడి ఆత్మహత్య యత్నం

విశాలాంధ్ర-దర్శి : దర్శి పోలీసు స్టేషన్ ఎదుట అర్ధరాత్రి సమయంలో ఓ యువకుడు వంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన బుధవారం అర్ధరాత్రి సమయంలో చోటు చేసుకుంది. దర్శి నగర పంచాయితీ పరిధిలోని శివరాజ్ నగర్‌కు చెందిన షేక్ బాజి (30) యువకుడు స్థానిక స్టేషన్ ఎదుట బుధవారం అర్ధరాత్రి సమయంలో వంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. గతంలో ఓ ప్రేమ వ్యవహారంలో ఇతనిపై ఎస్సీ అండ్ ఎస్టీ కేసు నమోదు అయిందని కొందరు చెపుతున్నారు. ఇటీవల కేసులో మోటర్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారని పోలీసులు తన తమ్ముడి మిగతా 2 లో ...

నేటి నుంచి ఒంగోలు జాతి ఎడ్ల పందేలు 2 లో..

కనిగిరికి వరాల జల్లు ప్రకటించిన చంద్రబాబు 4 లో..

ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు సిద్ధంగా ఉండాలి 8 లో..

చర్చల పేరుతో ప్రభుత్వం..కాలయాపన

- మునిసిపల్ కార్మిక సమస్యల పట్ల చిత్తశుద్ధి లేదు
- రాష్ట్ర మునిసిపల్ పారిశుద్ధ్య కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కోటిదాసు విమర్శ

విశాలాంధ్ర-మార్కాపురం : న్యాయసమ్మతమైన సమస్యలను పరిష్కరించాలని శాంతియుతంగా మునిసిపల్ కార్మికులు ఆందోళన చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేయడం తప్ప ఏ ఒక్క సమస్యకు పరిష్కారం చూపడం లేదని రాష్ట్ర మునిసిపల్ పారిశుద్ధ్య కార్మిక సంఘం (ఏఐటీయూసీ) వర్కింగ్ ప్రెసిడెంట్ కోటిదాసు విమర్శించారు. స్థానిక మునిసిపల్ కార్యాలయం వద్ద కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా ఆయన శుక్రవారం దీక్షా శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కోటి దాసు మాట్లాడుతూ తాను అధికారంలోకి వస్తే ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తానని పదేపదే చెప్పిన జగన్ అధికారం అనంతరం ఆ మాటలను పూర్తిగా విస్మరించారని విమర్శించారు. దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి నాడు పాదయాత్రలో ఏ హామీ ఇచ్చారో ఆ హామీ మేరకు ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేశారని, అయితే జగన్ మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. చర్చల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికి మూడు సార్లు పిలవడం జరిగిందని అయితే ఏ ఒక్క సమస్యకు పరిష్కారం చూపకుండా కాలం వెల్లబుచ్చారని ప్రభుత్వ విధానాలను మిగతా 2 లో ...

ప్రజా పక్షపాతి సీఎం జగన్

ఎమ్మెల్యే కోన రఘుపతి



విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రజా పక్షపాతి సీఎం జగన్మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. బాపట్ల వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో మున్సిపల్ కమీషనర్ భానుప్రతాప్ అధ్యక్షతన జరిగిన పించన్ పెంపుదల ఉత్సవాలలో ఎమ్మెల్యే కోన రఘుపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోన మాట్లాడుతూ వైసీపీ పాలనలో పార్టీలకు,వర్గాలకు, కులాలకు అతీతంగా అర్హుడైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నా యన్నారు. గతంలో ఇచ్చే ఫించన్ రూ.2750 నుంచి రూ.3000కి పెంచి జనవరి నుంచి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అనంతరం మిగతా 2 లో ...

ముమ్మర దాడులు

(మొదటిపేజీ తరువాయి)

25 మంది ముద్దాయిలను అరెస్టు చేసి రూ.79 వేల విలువ గల 148.56 లీటర్ల మద్యాన్ని సీజ్ చేశారని, జిల్లాలో మొత్తం 104 కేసులలో 107 మంది ముద్దాయిలను అరెస్టు చేశారన్నారు. నాటుసారా తయారీ, నిల్వ చేసిన స్థావరాలపై మెరుపు దాడులు నిర్వహించి మొత్తం 26 కేసులలో 38.25 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని 5,640 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారన్నారు. అడవులదీవి పోలీస్ స్టేషన్ పరిధిలోని జంపని గ్రామ సమీపంలోని అడవులలో నాటు సారా తయారీ బట్టీలపై మెరుపు దాడులు నిర్వహించి 340 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారని, వెదుళ్ళపల్లి మహిళను అరెస్టు చేసి 3 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారని, అమర్తలూరులో బెల్ట్‌షాప్ నిర్వహిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి 11 మద్యం బాటిళ్ళు, యద్దనపూడిలో మద్యం అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద ఉన్న 8 మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. అక్రమ మద్యం, గంజాయి, నాటుసారా, అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం పోలీస్ స్టేషన్ అధికారికి, బాపట్ల జిల్లా ఎస్పీ హెల్ప్ లైన్ నెంబర్ 8333813228, డయిల్ 100, 112 నెంబర్‌లకు కాల్ చేసి తెలియపరచాలన్నారు. సమాచారం అందజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

ప్రభుత్వం..కాలయాపన

(మొదటిపేజీ తరువాయి)

విమర్శించారు. చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితం గడుపుతున్న పారిశుద్ధ్య కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న జగనన్న పథకాలు ఏ ఒక్కటి అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆప్కాస్ పేరుతో కార్మికులను బలి చేయడం తగదన్నారు. మృతి చెందిన పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని అనేక సందర్భాల్లో విన్నవించినప్పటికీ అధికారులు పెడచెవిన పెట్టారని విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు స్పష్టంగా తీర్పు చెప్పినప్పటికీ ఆచరణలో ఎక్కడా అమలు కావడం లేదని దీంతో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని లేనిచో పాలకవర్గానికి తగిన గుణపాఠం చెబుతా మని రాష్ట్ర పారిశుధ్య కార్మిక సంఘం డిప్యూటీ సెక్రటరీ బందెల రవికుమార్ హెచ్చరించారు. జిల్లా పారిశుద్ధ్య కార్మిక సంఘం అధ్యక్షులు అందె నాసరయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఇంజనీర్ అధ్యక్షులు దొక్కా మాల్యాద్రి, జిల్లా యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వేము వెంకటేశ్వర్లు, హరిబాబులు పాల్గొన్నారు.

మార్కాపురం జిల్లా కావాలనే మీ కోరిక తీరుస్తాం

\- చంద్రబాబు

విశాలాంధ్ర-కనిగిరి : టీడీపీ అధినేత చంద్రబాబు కనిగిరిలో రా కదలి రా సభలో పాల్గొన్నారు. ఆయన ప్రసంగిస్తూ స్థానిక అంశాలను కూడా ప్రస్తావించారు. టీడీపీ అధికారంలోకి వస్తే మార్కాపురం జిల్లా కావాలనే ఈ ప్రాంత ప్రజల కోరిక తీరుస్తామని హామీ ఇచ్చారు. కనిగిరికి ట్రిపుల్ ఐటీ తీసుకువచ్చే బాధ్యత నాది అని ప్రకటించారు. నడికుడి-శ్రీకాళహస్తి రైలు మార్గం పూర్తి చేస్తామని చెప్పారు. ప్రకాశం జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య లేకుండా చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు తీసుకెళ్లి గోదావరి నీరు ఇస్తామని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం ఒంగోలు, మార్కాపురం, కనిగిరిలో టిడ్కో ఇళ్లు పూర్తి చేయలేకపోయింది. టిడ్కో ఇళ్లు ప్రజల సంపద. వాటిని మీకు అప్పగించే బాధ్యత మాది. ప్రకాశం జిల్లాకు ఆక్వా, గ్రానైట్, ఫార్మా పరిశ్రమలు తీసుకువస్తాం. ప్రకాశం జిల్లా యువతకు స్థానికంగానే ఉపాధి కల్పిస్తాం. ప్రభుత్వం తీసుకువచ్చిన భూరక్ష చట్టం చాలా ప్రమాదకరమైనది. మేం అధికారంలోకి వచ్చాక భూరక్ష చట్టం రద్దు చేస్తాం. ప్రకాశం జిల్లాలో జరిగిన కుంభకోణాలపై సిట్ వేస్తామ ని చంద్రబాబు వివరించారు.

బాబు సభ సక్సెస్

(మొదటిపేజీ తరువాయి)

బాధపడ్డానని తెలిపారు. మరలా అధికారంలోకి వస్తానని శబదం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. నాపై బాంబు దాడి చేసినప్పుడు కూడా భయపడలేదని వెంకటేశ్వర స్వామి నన్ను కాపాడారని తెలిపారు. మహిళల కోసం మహాశక్తి పథకాన్ని తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు ఆర్టీసిలో ఉచిత బస్సు ప్రయాణంతో పాటు ప్రతి ఆడ బిడ్డకు ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని ప్రకటించారు. ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని అన్నారు. వ్యవసాయ ఖర్చుల క్రింద ప్రతి రైతుకు రూ.25 వేలు ఇస్తామని తెలిపారు. నిరుద్యోగ భృతి క్రింద నెలకు రూ.3వేలు ఇచ్చి సంవత్సరానికి నాలుగు లక్షల ఉద్యోగాలు ఇస్తామని యువతకు భరోసా కల్పించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కనిగిరి రూపు రేఖలు మారుస్తామని అన్నారు. కనిగిరిలోని ట్రిపుల్ ఐటికి శంకుస్థాపన చేస్తే దానిని ఒంగోలుకు మార్చి ప్రైవేటు భవనంలోకి మార్చడం ఏమిటని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే కనిగిరిలో ట్రిపుల్ ఐటితో పాటు నిమ్జ్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. నడికుడి-శ్రీకాళహస్తి రైలు మార్గాన్ని పూర్తి చేస్తామన్నారు. వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి కనిగిరి నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి తాగు, సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డికి ఒకసారి అధికారాన్ని ప్రజలు కట్టబెడితే రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు రాజధానుల పేరుతో నాటకం ఆడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రి కావడం వలన రాష్ట్ర అభివృద్ధి 30 సంవత్సరాలు వెనక్కు వెళ్లిందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు ఇస్తే జగన్మోహన్‌రెడ్డి గంజాయి ఇస్తున్నారని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జీలు, నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని అన్నారు. పెట్రోలు, డీజిల్ విద్యుత్ ఛార్జీలు దేశం మొత్తం మీద ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువగా ధరలున్నాయని అన్నారు. నాసిరకం మద్యాన్ని విక్రయిస్తూ పేదల రక్తాన్ని పీల్చుకుతాగుతున్నారని అన్నారు. ఎక్కడ చూసిన కుంభకోణాలు అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇదేమిటని ప్రశ్నించిన వారిపై కేసులు బనాయిస్తున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేసి రాష్ట్ర అభివృద్ధిని పునఃప్రారంభిస్తామన్నారు. జయహో బీసీల ద్వారా బీసీల రుణం తీర్చు కుంటామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మార్కాపురాన్ని జిల్లా కేంద్రంగా మారుస్తామని నారా చంద్రబాబు నాయుడు మరోసారి స్పష్టం చేశారు. జిల్లాల విభజన హేతుబద్ధంగా జరగలేదని అన్నారు. ఈ పశ్చిమ ప్రాంత ప్రజలమైన కోరిక మార్కాపురం కేంద్రంగా ప్రత్యేక జిల్లా చేయాలని అన్నారు. మార్కాపురాన్ని జిల్లాగా ప్రకటించి కందుకూరు నియోజకవర్గాన్ని ఒంగోలు జిల్లాలో కలుపుతానని స్పష్టం చేశారు.

వెలుగొండను నేనే పూర్తి చేస్తా :

పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు పునాది వేసింది నేనేనని చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. 80 శాతం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పనులు పూర్తయితే గడిచిన ఐదేళ్లలో ఆ పనులు పూర్తి చేయకుండా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి కనిగిరి నియోజక వర్గంలోని అన్ని గ్రామాలకు త్రాగు, సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. గోదావరి జలాలను వెలుగొండ ప్రాజెక్టుకు తరలిస్తామన్నారు. మూసీ, పాలేరు నదులు కలుపుతామని తెలిపారు. ఈ ప్రాంత ఫ్లోరైడ్ సమస్య పరిష్కారం కావాలంటే వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి త్రాగునీరు అందించడం వలనే పరిష్కారం అవుతుందని అన్నారు.

బహిరంగ సభలో..కోటపాటి జనార్ధన్ రావు

విశాలాంధ్ర-కనిగిరి : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోటపాటి జనార్ధన్ రావు భారీ ర్యాలీతో నాయకులు, కార్యకర్తలతో రా.. కదలిరా అంటూ. శుక్రవారం జరిగిన చంద్రబాబు బహిరంగ సభ పాల్గొన్నారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడుకు ఘనంగా స్వాగతం కనిగిరి పట్టణంలో కోటపాటి జనార్ధన్ రావు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, తోరణాలు ప్రజలు ఆసక్తిగా తిలకించారు. చంద్రబాబును కోటపాటి జనార్ధన్ రావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుర్రం వెంకటేశ్వర్లు, కోటపాటి నరసింహారావు, నెలకుర్తి మహేశ్వరరావు, కే రాజా, శివ, డిమాలాద్రి, జి బాలసుబ్బయ్య, గళ్ళ చెన్నయ్య, పి జనార్ధన్, జి మాల్యాద్రి, డిఎంకె రాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఒంగోలు జాతి ఎడ్ల పందేలు

విశాలాంధ్ర-దర్శి : దర్శి పట్టణంలో జనసేన దర్శి నియోజకవర్గ నాయకులు గరికపాటి వెంకట్ అధ్వర్యం లో జాతీయ ఒంగోలు జాతి ఎడ్ల పందేలు జరుగుతున్నాయి. అద్దంకి రోడ్డు లో మహేంద్ర ట్రాక్టర్ షోరూమ్ వద్ద, 6 తేదీ నుండి 9 వరకు సంక్రాంతి సంబరాల్లో భాగంగా జరగబోయే జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శనకి గరికపాటి వెంకట ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. నాలుగు విభాగాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుంది. సీనియర్ విభాగంలో మొదటి బహుమతి ట్రాక్టర్. న్యూ క్యాటగిరి విభాగంలో మొదటి బహుమతి రాయల్ ఎన్ఫీల్డ్ మోటార్ సైకిల్. ఇలా ప్రతి విభాగంలోనూ విశిష్ట బహుమతులు అందజేస్తారు. పోటీలో పాల్గొని బహుమతి రాని ప్రతి జతకు కన్సోలేషన్ బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. నాలుగు, ఆరు పల్ల సైజులకు 6000 న్యూ కేటగిరి సీనియర్ విభాగం సైజులకు పదివేల రూపాయలు. అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి తిలకించి విజయ వంతం చేయవలసిందిగా కోరారు.

సంగమేశ్వర ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేయాలి

విశాలాంధ్ర-టంగుటూరు: సంగమేశ్వర (పోతుల చెంచయ్య పాలేరు రిజర్వాయర్) ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేయాలని కొండపినియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఒంగోలులోని ఇరిగేషన్ యస్ఈ లక్ష్మీరెడ్డికి వినతిపత్రాన్ని అందజేసారు. వారు మాట్లాడుతూ 2009లో కాంగ్రెస్ ప్రభుత్వం 100గ్రామాలకు సాగు, తాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో సంగమేశ్వర ప్రాజెక్టును ప్రారంభించిందని చెప్పారు. తరువాత వచ్చిన ప్రభుత్వాలు ఇప్పటివరకు పూర్తి చేయకుండా నిర్లక్ష్యంచేస్తున్నారని అన్నారు. టంగుటూరు మాజీ ఎంపీటీసి, కాంగ్రెస్ కొండపినియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు బొడ్డు సతీష్,పొన్నలూరు మండల నాయకులు భాస్కరరెడ్డి, టంగుటూరు మండలనాయకులు ఈమని కోటేశ్వరరావు, గుంజి ఏగుకొండలు పాల్గొన్నారు.

ప్రజా పక్షపాతి సీఎం జగన్

(మొదటిపేజీ తరువాయి)

కోన పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్‌బాబుతో కలిసి లబ్ధిదారులకు రూ.3000 చొప్పున పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు జోగి రాజా, చింతల రాజశేఖర్, కేథరిన్ రాజు, చల్లా రామయ్య, ఇనగలూరి మాల్యాద్రి, బుల్లి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య యత్నం

(మొదటిపేజీ తరువాయి)

మోటార్ సైకిల్ అని తిరిగి ఇవ్వాలని కోరగా ఇవ్వక పోవడంతో మనస్తాపానికి గురై పోలీసులు ఇబ్బం దులకు గురి చేస్తున్నారని ఆవేదన చెంది గత అర్ధరాత్రి సమయం స్టేషన్ వద్దకు వచ్చి మోటర్ సైకిల్ ఇవ్వాలని కోరగా ఈ సమయంలో ఎస్సై లేరు రేపు ఉదయం రావాలని చెప్పగా బయటకు వెళ్లి పెట్రోల్ పోసుకొని స్టేషన్ వద్దకు వచ్చి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డట్టు తెలుస్తుంది. హుటా హుటిన స్థానిక వైద్యశాలలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. వారు కూడా గుంటూరుకు తరలించాలని చెప్పడంతో జిజిహెచ్‌కి తరలించారు. వైద్య సేవలు అందుతున్నా యని ఆరోగ్యం నిలకడగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.

మద్యం మత్తులోనే..ఆత్మహత్యాయత్నం

\- డీఎస్పీ అశోక్ వర్ధన్‌రెడ్డి

దర్శి పోలీసు స్టేషన్ వద్ద గురువారం అర్ధరాత్రి మద్యం మత్తులో వంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని డిఎస్పీ అశోక్ వర్ధన్‌రెడ్డి చెప్పారు. గతంలో ఎస్సి ఎస్టీ కేసులో ఎ్కె బాజీ ముద్దాయి అని బెయిల్‌పై వచ్చి చెడు వ్యసనాలకు బానిసయ్యాడని అన్నారు. బాజీ అన్న చోరీ కేసులో విచారణ చేస్తున్నామని చోరీ బాజీ సమయంలో వదిలి వెళ్లిన మోటార్ సైకిల్ రాత్రి వచ్చి ఇవ్వాలని అడిగిన మీదట సిబ్బంది ఉదయం రమ్మని చెప్పడంతో అప్పటికే మద్యం సేవించి సంఘటనకు పాల్పడ్డట్లు డిఎస్పీ తెలిపారు. బాజీ ఆరోగ్యం నిలకడగానే ఉందని అన్నారు. ఈ విలేకరులు సమావేశంలో సిఐ రామకోటయ్య పాల్గొన్నారు.

రిక్షా తొక్కి నిరసన తెలిపిన అంగన్‌వాడీలు

విశాలాంధ్ర -రేపల్లె : రిక్షా తొక్కి చక్రంతిప్పడమే కాదు అవసరమైతే జగన్నన రథ చక్రాలను వెనుకకు తిప్పగలమంటూ అంగన్‌వాడీలు రిక్షాలను తొక్కి ప్రభుత్వానికి నిరసన తెలిపారు. బాపట్ల జిల్లా రేపల్లె లోని తాలూకా ప్రధాన కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటియుసి) ఆధ్వ ర్యంలో అంగన్‌వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె 25వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా శుక్రవారం అంగన్వాడీ లు వినూత్న తరహాలో సైకిల్ రిక్షాలు తొక్కి రాష్ట్ర ప్రభుత్వం పై ఆగ్రహంతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు జి. నాగ మల్లేశ్వరమ్మ, వై. కనకదుర్గలు మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించకుండా బెదిరింపులకు పాల్పడడం ఏమిటని వారు ప్రశ్నించారు. అంగన్ వాడీల పట్ల ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాలను మానుకోవాలని లేకుంటే రాబోయే రోజుల్లో ఇంటి దారి పట్టిస్తామని నాగ మల్లేశ్వ రమ్మ,కనకదుర్గలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి , జి. లక్ష్మి , భువనశ్రీ, భారతి మోజశ్రీ, హుస్సేన్ బి, సమాధానం, బి. లక్ష్మి, రాజమ్మ, బసవమ్మ, భాగ్యమ్మ, మార్తమ్మ, ఎఐటియుసి నాయకులు పి. నాగాంజనేయులు, గొట్టుముక్కల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి భారీగా వలసలు

విశాలాంధ్ర -రేపల్లె : తెలుగుదేశం పార్టీలోకి ప్రజలు పెద్ద ఎత్తున చేరటం శుభసూచకం అని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం పట్టణానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు అనగాని సమక్షంలో పార్టీలో చేరారు. ఎమ్మెల్యే అనగాని కండువాలు వేసి వారిని పార్టీ లోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం అని భావించిన ప్రజలు రాష్ట్ర వ్యాప్తంగా టిడిపిలోకి వస్తున్నారని చెప్పారు. పార్టీలో చేరిన వారిలో రేపల్లె పట్టణం నుంచి ల్యాబ్ కిషోర్ షేక్ గౌస్ పీర్, 6వ వార్డు కు చెందిన కరీముల్లా, చావలి సాయి, చెన్ను బాలకృష్ణ, యూనీస్, అంకెం మర్రీకృష్ణ, కైతేపల్లి శ్రీనివాసరావు, అభినయ్, 2వ వార్డు కు చెందిన సంషీర్ బేగ్ వైస్సార్సీపీ నుంచి టీడీపీ లోకి చేరారు. కార్యక్రమంలో తాతా ఏడుకొండలు, డొక్కు బుజ్జి, డొక్కు అయ్యా, మొబీన్, నర్రా సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన పింఛన్ పంపిణీ

విశాలాంధ్ర-పర్చూరు: ప్రభుత్వం పింఛనుదారులకు రూ.3 వేలు అందిస్తుందని వైసీపీ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ తెలిపారు. స్థానిక పాఠశాలలో శుక్రవారం నూతనంగా మంజూరు అయిన వారికి పింఛను పంపిణీ జరిగింది. ఆమంచి మాట్లాడుతూ పింఛను మూడు వేలు పెంచిన ఘనత సిఎం జగన్‌కే దక్కిందని తెలిపారు. మండలంలో నూతనంగా 140 మందికి మంజూరు అయ్యాయి. మొత్తం 8,749 మంది లబ్ధిదారులకు రూ.2.55 కోట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రద్యుమ్నకుమార్, కార్యదర్శి షేక్ గౌస్ మొహిద్దీన్ అలీ, కోఆప్షన్ సభ్యులు షేక్ కాలేషావలి, పార్టీనాయకులు కటారి అప్పారావు, మల్లా శ్రీనివాసరావు, ముప్పాళ్ళ రాఘవయ్య, తులసి నాగమణి, సచివాల సిబ్బంది, లబ్ధిదారులు ఉన్నారు.

బైకును ఢీకొన్న లారీ- వృద్ధురాలు మృతి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : బైకును వెనుకవైపు నుండి లారీ ఢీకొట్టడంతో వృద్ధురాలు వెంకట రమణ70 మృతి చెందింది.ఈ ఘటన త్రిపురాంతకం మండలంలోని గుట్ల ఉమ్మడివరం వద్ద జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. పల్నాడు జిల్లా చెరుకొమ్ము పాలెం గ్రామానికి చెందిన పసుమర్తి వెంకట రమణ ఆమె కుమారుడు అంజయ్య ఇద్దరు బైకుపై ఒద్దుపాలెం బయలుదేరారు. ఈ క్రమంలో ఉమ్మడివరం బ్రిడ్జి వద్ద వచ్చేసరికి వెనుక నుండి వస్తున్న లారీ ఢీకొనడంతో అక్కడికి అక్కడే మృతి చెందగా కుమారుడు అంజయ్యకు గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- మీఇంటిలో మనిషిలా మీకు తోడుంటా నన్ను ఆదరించండి
- నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త పానెం హనిమిరెడ్డి

విశాలాంధ్ర-అద్దంకి : మీబిడ్డలా,మీఇంటిలో మనిషిలా మీసమస్యలు తన సమస్యలుగా భావించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా నన్ను ఆదరించాలని నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త పానెం హనిమిరెడ్డి పేర్కొన్నారు.వైయస్సార్ పెన్షన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి హనిమిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో ముఖ్య మంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ లలో భాగంగా కొత్త ఏడాదిలో అవ్వాతాతలకు రూ.3వేలు పింఛన్ పెంచి ఇవ్వడం శుభపరిణామం అన్నారు.ఇచ్చిన మాటను నిలబెట్టు కోవడం సీఎం జగన్‌కే సాధ్యమన్నారు..వచ్చే ఎన్నికల్లో తనను అద్దంకి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజ లను కోరారు.కార్యక్రమంలో ఎంపిపి అవిశన జ్యోతి,ఎంపిడివో దేవసేన కుమారి, నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు మారం వెంకారెడ్డి,మండల వైసీపీ కన్వీనర్ గుజ్జల జగన్ మోహన్‌రెడ్డి,వైసీపీ నాయకులు అవిశన ప్రభాకరరెడ్డి,పలు గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

దైవ సేవకుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పర్చూరు: గాస్పెల్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పుటూరు మన్నా ప్రార్ధన మందిరం నందు శుక్రవారం సహవాస కూడిక జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన చీరాలకు చెందిన ఏఫ్ఏల్సీ డైరెక్టర్ రెవ.డాక్టర్ దాసరి లూథర్‌శాస్త్రి మాట్లాడుతూ సమాజంలో ప్రజలు సన్మార్గంలో జీవించుటకు క్రీస్తు బోధనలను ఆచరించాలని తెలిపారు. మన్నా చర్చి పాస్టర్ సిహెచ్ సుదర్శన్ దైవసేవకులకు దుప్పట్లు పంపిణీ చేశారు. దైవ సేవకుల సంఘం అధ్యక్షులు మేకా షాలేమురాజు ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరించారు. సంఘం ప్రతినిధులు పాపారావు, శామ్యూల్‌జాన్, శాంతకుమార్, శామ్యూల్‌పాల్, ప్రేమయ్య ఉన్నారు.

చంద్రబాబు సభకు తరలిన టీడీపీ కార్యకర్తలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా కనిగిరి నుండి ఎన్నికల శంఖారావం పూరిస్తున్నందున కంకణంపాడు, వెలిగండ్ల మండలం తెలుగుదేశం నాయకులు చిలకల కృష్ణారెడ్డి ఆ గ్రామ ప్రజలతో కలిసి భారీగా సభకు వాహనాలలో బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో పరిస్థితి అధ్వానంగా ఉందని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై ఒక్క నాయకుడు కూడా స్పందించే పరిస్థితి లేదని ఈ రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే పరిస్థితి మారుతుందని రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బోస్పరాజు లక్ష్మీనారాయణ,పలువురు నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మెకు ఎమ్మార్పీఎస్ మద్దతు

విశాలాంధ్ర-దర్శి : దర్శి మున్సిపల్ కార్మికుల రాష్ట్ర వ్యాప్త పారిశుద్ధ కార్మికుల సమ్మెలో భాగంగా శుక్రవారం నగర పంచాయతీ మున్సిపల్ కార్మికులు రెండో రోజులు నుండి చేస్తున్న సార్వత్రిక సమ్మెకు మద్దతుగా ఎమ్మార్పీఎస్, రాష్ట్రదళితసేన, దర్శి నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు గర్నెపూడి ప్రేమ్ కుమార్ ప్రధాన కార్యదర్శి రాచపూడి మోషే, ఎమ్మార్పీఎస్ దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్, గంధం ఇర్మియామాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ పారిశుద్ధకార్మికుల సమస్యలను ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ దళితులుగా పరిగణించి వివక్ష చూపటం అన్యాయమని వారు ఆవేదనవ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పారిశుధ్యకార్మికుల నాయకులు ఇత్తడి ప్రభాకర్, ఇత్తడి. ఇత్తడి ఇర్మియ ఇత్తడి పుల్లయ్య,గర్నెపూడి చంద్ర, రాచపూడి. విజయ్ కుమార్ అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ కార్మికులు భిక్షాటన

విశాలాంధ్ర-దర్శి : దర్శి నగర పంచాయతీ మున్సిపల్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె శుక్రవారం రెండో రోజుకు చేరింది. ఉదయం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేసినా అనంతరం కార్మికులందరూ భిక్షాటనకు ప్రదర్శనగా పోయి వీధి వీధినా షాపు షాపు పోయిభిక్షాటన చేశారు. ప్రభుత్వం ఇచ్చిన వేతనాలు సరిపోక అర్ధాకలితో జీవిస్తు న్నామని అందువల్ల సమ్మె బాటపట్టినట్లు వారు తెలిపారు. ఇన్ని పర్యాయాలు ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకుపోయినప్పటికీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయిన లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు ఇత్తడి ఇర్మియ ఇత్తడి ప్రభాకర్ ఈ దావీదు ఏఐటియుసి నాయకులు కె హనుమంతరావు, ఆర్ కరుణానిధి, జె కోటేశ్వరరావు మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్,
కొసమట్టం సిటీ సెంటర్, ఫ్లోర్ నెం. 4 అండ్ 5,
టి.వి. రోడ్డు, కొట్టయమ్, కేరళ-686001

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.,

ఇందుమూలముగా మీకు తెలియజేయడమేమనగా ఇక్కడ కొసమట్టం ఫైనాన్స్‌లో బంగారం మీద ఋణం, వడ్డీ కట్టక గడువు సమయం మించిపోయిన బంగారము క్రింద తెలుపబడిన జి.యల్.నెంబర్ల ప్రకారం బహిరంగంగా వేలం వేయుచున్నాము. ఈ వివరములు ముందే మేము మీకు రిజిష్టరు లెటర్స్ ద్వారా తెలిపియున్నాము. ఇదే వివరాలు ఏదైనా బ్రాంచిలో వేలము వేయుచున్నామో అదే బ్రాంచిలో జి.యల్.నెంబర్ల ప్రకారం నోటీసు బోర్డులో పెట్టడం జరిగింది.

బంగారం వేలం వేయు స్థలం : వేలం వేయు బంగారం వివరములు :

ప్రకాశం జిల్లా (పాత) : కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం. 9-416/419, 1వ అంతస్తు, ఎన్ఆర్‌టి రోడ్, ఎపిఎస్ఆర్‌టిసి బస్టాండ్, అద్దంకి, ప్రకాశం జిల్లా, ఎ.పి. ఫోన్: 08593-22322, **తేది: 18-01-2024 ఉదయం 9:30 గంటలకు**

అద్దంకి: 12462 12671 12691 12708 12717 12744 12745 12746 12851 12873 12881 12894 12925 12979 13064 13086 13088 13106 13131 13182 13188 13196 13259 13275 13305 13361 13369 13414 13415 13416 13435 13475. **కందుకూరు:** 2803 3170 3653 3931 3974 3982 4057 4060 4076 4082 4111 4119 4153 4163 4176 4182 4183 4185 4203 4217 4224 4274 4283 4291 4301 4309 4321 4322 4324 4325 4326 4358 4373 4383 4385 4389 4405 4411 4429 4430 4434. **మార్కాపూర్:** 9864 9865 9935 10257 10401 10438 10440 10462 10487 10506 10533 10548 10573 10582 10585 10586 10602 10605 10609 10610 10612 10622 10624 10628 10647 10659 10660 10663 10668 10675 10680 10696 10723 10737 10744 10773 10777 10788 10789 10797 10801 10822 10828 10838 10847 10848 10851 10864 10874 10881 10896 10897 10904 10914 10915 10917 10921 10957 10968 10983 10993 11014 11044 11114 11124 11130. **ఒంగోలు:** 5756 8046 8059 8109 8132 8152 8182 8185 8263 8269 8270 8271 8283 82918342 8380 8384 8392 8407 8414 8440 8452 8466 8485 8506 8520 8524 8529 8532 8563 8575 8581 8582 8588 8591 8611 8628 8634 8635 8636 8646 8653. **ఒంగోలు-2:** 2831 2885 11381 11382 11401 11409 11424 11627 11659 11661 11679 11690 11723 11738 11747 11818 11892 11905 11934 11939 11950 11973 11974 11981 11994 11995 11996 11997 11998 11999 12000 12001 12043 12085 12086 12112.

నోట్: 1) వేలంలో పాల్గొనదలచినారు రూ. 1,00,000/- కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్ పేరుపైన ఆర్‌టిజిఎస్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఉ. 11. గం. లోపు డబ్బు డిపాజిట్ చేయాలి. వేలం తరువాత ఎవరు డిపాజిట్ చేస్తారో వారికి డబ్బు వెనక్కి ఇవ్వబడును. (2) వేలానికి వచ్చినవారు గుర్తింపు కార్డు, లే రెసిడెన్స్ ప్రూఫ్ కచ్చితంగా తీసుకుని రావాలి. లిస్ట్‌లో వున్న మొత్తం బంగారం చెప్పినరోజు వేలం వెయ్యకపోతే మరుసటి రోజు ఆఫీసు పనిచేయు వేళల్లో బంగారు వేలం వేయడానికి, వేలం సమయాన్ని ఎటువంటి నోటీసు ఇవ్వకుండా మార్చడానికి మా కంపెనీకి పూర్తి అధికారం ఉంది. వేలంలో బంగారం తీసుకున్న వారు 5 శాతం అదేరోజు కట్టాలి. ఒక వారం రోజులలో మిగతా నగదు కట్టి బంగారం తీసుకుని వెళ్ళాలి. తేదీ, స్థలం మార్చుటకు కంపెని వారికి సర్వహక్కులు కలవు. పూర్తి వివరాల కోసం **17-01-2024**వ తేదీ లోపు సంప్రదించగలరు. ఫోన్ : **0866-2435456.**

తేది: 06-01-2024 విజయవాడ. ఆథరైజ్డ్ ఆఫీసర్, కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.

రా కదిలిరా..సభకు తరలిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : టీడీపీ జాతీయపార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రా కదిలి రా పేరుతో 25 పార్లమెంట్ నియోజకవర్గాల్లో జరిగే సభల్లో ముందుగా కనిగిరి సభకు మండలంలోని టీడీపీ నాయకులు శుక్రవారం భారీగా తరలివెళ్లారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు భారీగా తరలివెళ్లారు. టీడీపీ మండల అధ్యక్షులు బొమ్మన బోయిన వెంగయ్య ఆధ్వర్యంలో తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో ఒంగోలు పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్‌బాషా, టీడీపీ నాయకులు ఎస్‌సి మాల కొండయ్య, బొబ్బూరి రమేష్, మన్నేపల్లి శ్రీనివాసులు, సీఎస్‌పురం సర్పంచి శీలం పద్మావతి, ఉప సర్పంచి పాములపాటి నరసయ్య, గురవయ్య, పాలపర్తి నారాయణ రావు, షేక్ నాయబ్‌రసూల్, ఆర్‌కె వలి, బాలకేశవరెడ్డి, పునుగుపాటి రవికుమార్, మాజీ ఎంపీపీ అల్లూరయ్య, దౌలత్ బాషా, చావా సుబ్బయ్య, మాజీ సర్పంచి వెంకటరామరాజు తదితరులు ఉన్నారు.

కనిగిరికి తరలిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర-పామూరు : రా కదిలి రా ఎన్నికల శంఖారావం చంద్రబాబు ప్రారంభ సభలో పాల్గొనడానికి తెలుగు తమ్ముళ్లు మండలం నుండి వేలాదిమంది తరలి వెళ్లారు. టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు జెండా ఊపిగా వాహనాలు తరలి వెళ్లాయి, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నర సింహారావు చౌదరి, పడమర కట్ట కిందపల్లి నాయకులు యారవ శ్రీనివాసులు, చింతలపాలెం నాయకులు కేతు భాస్కర్ రెడ్డి, దోలా శేషాద్రి, కంబాలదిన్నె పంచాయతీ నుండి మన్నం రమణయ్య, బొట్లగూడూరు పంచాయతీ నుండి ప్రభాకర్ చౌదరి, తూర్పు కట్టకిందపల్లి నుండి పాలపర్తి వెంకటేశ్వర్లు, మోపాడు పంచాయతి నుండి దేవరపు మాల్యాద్రి, మారుబోయిన హుస్సేన్ రావు యాదవ్, ఇనిమెర్ల నుండి నల్లబోతుల శ్రీనివాసులు, వీరభద్రపురం నుండి పువ్వాడి రామారావు, వెంకటేశ్వర్లు (బెంగుళూరు), వెంకటాపురం నుండి పోతురాజు వెంకట్రావు, దయిందె శంకర్, పామూరు పట్టణము నుండి పందిటి హరీష్, ఇర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్ బాషా, షేక్ రహమతుల్లా, మద్ది చెట్టు రమాదేవి ఒరుగంటి సుబ్బమ్మ తదితరుల నాయకత్వంలో చంద్రబాబు సభకు తరలి వెళ్లారు.



విశాలాంధ్ర-కురిచేడు : కనిగిరిలో చంద్రబాబు శంఖారావం సభకు శుక్రవారం తెలుగుదేశం మండల ప్రధాన కార్యదర్శి గంధం గురునాథం ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు పార్టీ కార్యాలయము నుండి సభకు బయలుదేరి వెళ్లారు. ఈ సభకు వెళ్లిన అబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గద్దం బాలయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన సెల్ కార్యదర్శి డాక్టర్ సునీల్ మాజీ మండల పార్టీ కన్వీనర్ మస్తాన్వలి కోటిలింగం పెద్దిరాజు మర్రి సుబ్బారావు వెంకటరామయ్య దాసర రవి మస్తాన్ మాజీ గ్రామ సర్పంచి మేరువ పెద్దిరెడ్డి తరలి వెళ్లారు.

కనిగిరికి వరాల జల్లు ప్రకటించిన చంద్రబాబు

- ఉగ్ర ప్రతిపాదించిన ఐదు గ్యారెంటీల అమలుకు హామీ
- వెలుగొండ ప్రాజెక్టును ఏడాదిలోపు పూర్తి
- ట్రిపుల్ ఐటీ కనిగిరిలోనే పూర్తి చేసి ఉన్నత చదువులు
- నిమ్జ్ పూర్తి చేసి ఉద్యోగాలు
- నడికుడి కాళహస్తి రైల్వే లైన్ ఏడాదిలోపు పూర్తి
- ఇంటింటి కొళాయి.. ఫ్లోరైడ్ రహిత తాగునీరు
- ఎమ్మెల్యే మధుసూదన్ మనీ.. సూదన్‌గా మారాడని ఎద్దేవా

విశాలాంధ్ర-కనిగిరి : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రా.. కదలిరా.. బహిరంగ సభలో ఎన్నికల శంఖారావంలో భాగంగా శుక్రవారం కొత్తూరు వద్ద వెలిగొండ ప్రాజెక్టు సాధన సమితి ప్రాంగణంలో జరిగిన బహిరంగ సభలో కనిగిరి నియోజకవర్గానికి వరాల జల్లు కురిపించారు. మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రతిపాదించిన ఐదు గ్యారెంటీ పథకాల అమలుకు హామీ ఇచ్చారు. తొలుత చంద్రబాబు నాయుడుకు ఉగ్రతతో పాటు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది తానేనని.. తాను 90 శాతం పనులు పూర్తి చేశానని, అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఏడాది లోపు వెలుగొండను పూర్తి చేసి కనిగిరికి సాగు, తాగునీరు అందించడంతోపాటు ఇంటింటికి.. మంచినీటి కొళా ఏర్పాటు చేసి సురక్షితమైన తాగునీరు అందిస్తానన్నారు. గత తెలుగుదేశం పార్టీ హయాంలో దోబగుంట వద్ద త్రిబుల్ ఐటీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తే వైసిపి ప్రభుత్వం ఈరోజు నాటికి తట్ట మట్టి పొయ్యలేదని .. తను శంకుస్థాపన చేసిన రాయిని ధ్వంసం చేశారన్నారు. తాను అధికారంలోకి రాగానే కనిగిరి విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునే విధంగా శాశ్వత పక్క భవనాలు ఏర్పాటు చేసి త్రిబుల్ ఐటీని దూబగుంటలోనే ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. కనిగిరి ప్రాంతంలో పారిశ్రామిక ఉత్పాదక కేంద్రం నిమ్జ్ కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూరు చేయించి జిల్లా వాసులకి ఉద్యోగాలు కల్పిస్తానన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో నడికుడి కాళహస్తి రైల్వే లైన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వ నిధులు ఇచ్చి పనులు చేయించామని వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైల్వే నిర్మాణాన్ని పట్టించుకోలేదన్నారు. తను అధికారంలో రాగానే రైల్వే లైన్ పూర్తి చేస్తానని కనిగిరి ప్రజలకు బహిరంగ సభ సాక్షిగా హామీ ఇచ్చారు. కనిగిరి ఎమ్మెల్యే మధుసూదన్ యాదవ్ మనీ సుదన్ గా అభివర్ణించి కనిగిరి నియోజకవర్గంలో చేసే ప్రతి పనిలో దోచుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీ హయాంలో నిర్మించిన టిట్కో ఇళ్లను పూర్తి చేసి సత్వరమే లబ్దిదారులకు పంపిణీ చేసేలా చొరవ చూపుతానని కనిగిరి ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, బి రంగయ్య, వెంకట్ రెడ్డి వేమూరి రామయ్య తిరుపతిరెడ్డి నంబల వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ పిచ్చల శ్రీనివాస్ రెడ్డి, షేక్ ఫిరోజ్ తమినేని శ్రీనివాస్ రెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, గుడిపాటి ఖాదర్, బుల్ల బాల బాబు, అరుణ ,పార్వతి ఇతర వైసీపీ నాయకులు అన్ని విభాగాల మహిళలు పాల్గొన్నారు.

ఏపీ రైతు సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

దేవండ్ల శ్రీనివాస్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ఏపీ రైతు సంఘం 18వ రాష్ట్ర మహాసభలు జనవరి 8,9,10 తేదీలలో రాజమహేంద్రవరంలో జరుగనున్నాయి. ఈ మహాసభలను విజయవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికి వెన్నెముక అందరికీ అన్నదాత ప్రాణకోటికి తిండి గింజలను పండించే రైతు ప్రయోజనాలను కాపాడటంలో ఏపీ రైతు సంఘం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో దున్నేవాడికే భూమి అనే నినాదంతో 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంపిణీ చేసి రైతాంగ పోరాటం చేసి రైతుల పక్షాన నిలిచిందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని అటు రైతుల పక్షాన ఇటు నిర్వాసితులకు అండగా పోరాటం నిర్వహించిందన్నారు. సాగునీటి వనరుల ఏర్పాటు కోసం, మేలైన విత్తనాల కోసం, నకిలీ ఎరువులు, నకిలీ పురుగు మందులు అరికట్టడం కోసం, గిట్టుబాటు ధర కోసం, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెచ్చిన వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని, నిరంతరం రైతులు పక్షాన పోరాడి అనేక విజయాలు సాధించిందన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు టిసిహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, వై వెంకట శివయ్య తదితరులు పాల్గొన్నారు.

జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్-7 ఆడిషన్స్ ప్రారంభం

విశాలాంధ్ర - ఒంగోలు: ప్రముఖ టీవీ ఛానల్ జీ తెలుగు ప్రతిష్ఠాత్మక కార్యక్రమం డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నట్టు ఆ సంస్థ ప్రాంతీయ ప్రతినిధి వెల్లడించారు. చిన్న పిల్లల్లో నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. డ్రామా జూనియర్స్ మరో సీజన్ తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోందన్నారు. 3 నుంచి 13 సంవత్సరాల వయస్సు గల పిల్లలు డ్యాన్స్, పాటలు పాడటం, నటన, మ్యాజిక్ ట్రిక్స్, మార్షల్ ఆర్ట్స్ తో పాటు మరేదైనా టాలెంట్ ఉంటే డ్రామా జూనియర్స్‌లో పాల్గొనే అవకాశం ఉందన్నారు. ఆడిషన్స్‌లో పాల్గొనాలనుకునే వారు తో మునుపెన్నడూ పిల్లల్లోని టాలెంట్‌ను ప్రతిబింబించేలా 2 నిమిషాల నిడివి గల వీడియోను డ్రామా జూనియర్స్ ఎస్ సెవెన్ ఆడిషన్స్ డాట్ జీ5 డాట్ కామ్ లేదా డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఏ జీమెయిల్ డాట్ కామ్ లేదా వాట్సాప్ నంబరు 9100054301 లో సంప్రదించాలని కోరారు.

ప్రార్థించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న

విశాలాంధ్ర - కర్లపాలెం : ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే సూక్తి ఆదరంగా ఇతరులకు సేవ చేయటం శుభపరిణామం అని టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. కర్లపాలెం పంచాయితీ ఎంవీరాజుపాలెం గ్రామంలోని షాదీఖానాలో అహ్మద్ పఠాన్ ఆధ్వర్యం లో అబ్దుల్ కలాం ఫౌండేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వేగేశన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నరేంద్ర వర్మ మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఫౌండేషన్ ద్వారా సభ్యులు పేదలకు సహాయం చేయటం ఎంతో గొప్ప విషయం అన్నారు. సేవలు మరింతగా ముందుకు వెళ్లి పేదలకు సహాయం చేయాలన్నారు. వేగేశన ఫౌండేషన్ ద్వారా తన వంతుగా 5 సంవత్సరాలు ప్రతి నెల రూ . 2వేలు ఇస్తానన్నారు. అబ్దుల్ కలాం ఫౌండేషన్ దాతలు ఇంకా ముందుకు వచ్చి మరింత మందికి సేవ చేయాలన్నారు.అనంతరం పేదలకు దుప్పట్లను పంపిణి చేశారు. జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు మండల గ్రామ పార్టీ అధ్యక్షులు వై భూపతిరావు, ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష, షేక్ బాజి, దాస్, కాలేషా, గౌస్, హబీబ్ పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువులు, నూతన వస్త్రాలు పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఆపదలో ఉన్న వారికి పేదలకు సేవ చేయటమే ప్రచేస్ సేవా సంస్థ లక్ష్యమని సేవా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ఏ.సందీప్ తెలిపారు. బాపట్ల మండలం అడవి పంచాయతీ పరిధిలోని కృపానగర్ ఆధ్వర్యంలో పేదలు, వితంతువులు, వృద్ధులకు 50 మందికి నిత్యవసర వస్తువులు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. అదేవిధంగా బాపట్ల పట్టణంలోని ఒకటో వార్డు బేతనీ కాలనీలో పేదలకి నిత్యఅవసర వస్తువులు, బియ్యం పంపిణీ చేశారు. ప్రచేస్ సంస్థ డైరెక్టర్ వేశపోగు నాగేశ్వరరావు, సంస్థ సభ్యులు జ్యోతి, హెబ్సిబా పాల్గొన్నారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం

విశాలాంధ్ర - బల్లికురవ : ప్రపంచ మానవాళికి క్రీస్తు మార్గం అనుసరణీయం అని అద్దంకి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పానెం హనిమిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కూకట్ల పల్లి గ్రామ పంచా యతీ పరిధిలోని సంఘం నందు ప్రార్థనా మందిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హానిమిరెడ్డి మాట్లాడుతూ బైబిల్, భగవద్గీత, కురాన్ లాంటి పవిత్ర గ్రంథాల సారాంశం ఒక్కటేనని, ప్రజలంతా శాంతి మార్గంలో పయనిస్తూ అహింసను విడనాడిన రోజున క్రీస్తు బోధనలకు సార్థకత చేకూరు తుందన్నారు. మానవజాతి ఒకటే కులం అని,ప్రజలంతా సోదర భావంతో మమేకమైన రోజున ప్రపంచ శాంతి సాధ్యమవు తుందన్నారు. వైస్ ఎంపీపీ ఇప్పల వెంకటసుబ్బారెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు.

హామీ నెరవేర్చిన సీఎం జగన్ : బలరాం

విశాలాంధ్ర - చీరాల : పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ వృద్ధాప్య పెన్షన్ ను దేశంలోనే అత్యధికంగా రూ.3 వేలు ఇస్తున్న వ్యక్తి సీఎం జగన్ మోహన్ రెడ్డి అని చీరాల శాసన సభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి అన్నారు. చీరాల ఎన్ఆర్పిఎం హైస్కూల్ ఆవరణలోని ఓపెన్ ఎయిర్ థియేటర్లో చీరాల మండలంలోని వృద్ధులకు వైఎస్సార్ పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి మాట్లాడుతూ వాలంటీర్ల ద్వారా దేశంలోనే ఎక్కడా లేని విధంగా గడప గడపకు పెన్షన్లు పంపిణీ చేయిస్తున్న ఘనత సీఎం జగన్ కి దక్కుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ రూ.3 వేలకు పెంచి,నూతన సంవత్సరం అంటే తేదీ మారడం కాదని పేదలు, వృద్ధుల జీవితాలు మారాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సరిజిని,ఎంపిడివో నేతాజీ, వైస్సార్సీపీ చీరాల మండల అధ్యక్షులు ఆసాధి అంకాల రెడ్డి,మునిసిపల్ వైస్ చైర్మన్ జైసన్ బాబు,జిల్లా కార్యదర్శి బండారు శివ పార్వతి,పీఏసి ఎస్ చైర్మన్ బోయిన కేశవులు,ఎస్టీ సెల్ అధ్యక్షులు నల్లబోతుల రాజ్ కుమార్,జెసిఎస్ మండల ఇంచార్జీ బుర్ల సాంబశివరావు, బిట్రా శ్రీనివాసరావు,బుర్ల మురళీకృష్ణ, చిన్ని లీలాధర్,పృథ్వి ధనుంజయ, ఎరిపిల్లి రమణ,శీలం వెంకటేశ్వరమ్మ, షేక్ మస్తాన్, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు గృహసారథులు, పింఛన్ లబ్దిదారులు పాల్గొన్నారు.

కార్మికుల సమ్మె ఉధృతం : ఏఐటీయూసీ

విశాలాంధ్ర - రేపల్లె : మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను పరిష్కరించాలని రాష్ట్రంలో నిరవధిక సమ్మె చేస్తున్న బెదిరింపులకు పాల్పడడం ప్రభుత్వం నిరంకుశ విధానాలకు తార్కాణమని ఏఐటీయుసి రాష్ట్ర సమితి సభ్యులు పి.నాగాంజ నేయులు ఆరోపించారు. రేపల్లె మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మి కులు చేస్తున్న నిరవధిక సమ్మె మూడవ రోజుకు చేరింది. ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్య లను పరిష్కరించ కుండా పోటీ కార్మికులను తీసుకు వచ్చి పనులు చేయించడం వారిని అడుకుంటున్న కార్మికులపై బెండవర్ నమోదు చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న కార్మికులు అధికారులు పోటీ కార్మికులను తీసుకువచ్చి పనులు చేయిస్తున్నరన్న విషయం తెలుసుకున్న కార్మికులు, ఏఐటీయుసి నాయకులు ఆయా వార్డులకు చేరుకుని అడ్డు కున్నారు. దీంతో పోటీ కార్మికులకు సమ్మె చేస్తున్న కార్మికుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. అనంతరం పోటీ కార్మికులు పనులను నిలుపుదల చేసి వెనుతిరిగి వెళ్ళారు. ఈ కె. సుధాకర్, సురేష్, టి.కుమారి, ఎం. నాంచారమ్మ, కె. సామ్రాజ్యం, బి.రాజశ్వరి, బి.గౌరమ్మ, దుర్గా భవాని, శ్రీను, దుర్గారావు, శాంత, కోటేశ్వరమ్మ, సముద్రవేణి, అనురాధ, శివ శంకర్ పాల్గొన్నారు.

అభివృద్ధి ఊసే లేని వైసీపీ పతనం ఖాయం : వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల : అభివృద్ధి ఊసే లేకుండా అన్యాయాలు అరచాకాలతో పాలన సాగించి వైసీపీ పతనం త్వరలోనే చూడబోతున్నా మని టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. మండలంలోని మురకుండ పాడు గ్రామంలో గురువారం ఇంటింటికి తెలుగుదేశం మీ మాట నా బాట కార్యక్రమంలో భాగంగా చీరలు పంపిణీ చేశారు. వేగేశన మాట్లాడుతూ గ్రామంలో నీరు కలుషితమై విష జ్వరాలతో మంచం పడితే కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. మురుగు నీటిలో బురదలో గ్రామస్తులు కాలం వెళ్లబుచ్చే పరిస్థితి ఉందన్నారు. నారా చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని ప్రతి ఒక్కరం చంద్రబాబు పాలనను చూద్దామని తెలిపారు. రాబోవు ఎన్నికల్లో ఎమ్మెల్యేగా నన్ను గెలిపించాలని అభ్యర్థించారు.

సమస్యలు పరిష్కరించాలి - మున్సిపల్ కార్మికుల నిరవధిక దీక్ష



విశాలాంధ్ర - బాపట్ల : తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలంటూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలో మున్సిపల్ కార్యాలయం వద్ద చేపట్టిన నిరవధిక దీక్ష కొనసాగుతుంది. పట్టణంలో ర్యాలీ నిర్వహించి భిక్షాటన చేశారు. కార్మికుల సమ్మెకు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి జేబీ శ్రీధర్ సంఘీ భావం తెలిపారు. శ్రీధర్ మాట్లాడుతూ సీఎం జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. రెగ్యులర్ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత సమస్య పరిష్కరం చాలని కోరగా సాకులు చెబుతున్నారని ఎద్దేవ చేశారు. సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తానని పర్మినెంట్ సిబ్బందికి సిపిఎస్ను వారం రోజుల్లోనే రద్దు చేస్తామని హామీలు ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఇంతవరకు ఆ హామీలు అమలు కాలేదని విమర్శించారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ డి.వి సుబ్బారావు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎన్.సత్యావతి, కార్మికులు శారద, అంకమ్మరావు, విజయమ్మ, దుర్గాదేవి, గోపమ్మ, కుమారి అంకుల్ తదితరులున్నారు.

మూడో రోజుకు మున్సిపల్ కార్మికుల ధర్నా

విశాలాంధ్ర - బాపట్ల : తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ పారిశుధ్య కార్మికులు చేస్తున్న చేస్తున్న ధర్నా మూడో రోజుకు చేరుకుంది. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏపీ మున్సిపల్ కార్మికులు ధర్నాలో భాగంగా వంటావార్పు చేపట్టారు. రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ బందేల రవికుమార్ కార్మికుల ధర్నాకు సంఘీభావం తెలిపి మాట్లాడుతూ కార్మికులు సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తూ కార్మికులను వీధి పాలు చేస్తుందన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇచ్చి కార్మికులను అందరికీ పర్మినెంట్ చేసే వరకు నిరవధిక సమ్మెను ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు డీవీ సుబ్బారావు , ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోటి దాసు, కార్యదర్శి డి. మాల్యాద్రి, పి. అంకమ్మరావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్. సత్యవతి ,ట్రెజరర్ దళాయి దుర్గారావు, సాల్మన్, శారద, పద్మావతి, నాగమణి, గోపమ్మ, లక్ష్మి, ఎలిజబెత్ రాణి, ములక అంకాలు, నరసింహారావు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులను రెగ్యులర్ చేయండి

విశాలాంధ్ర - చీరాల : పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి పారిశుధ్య కార్మికులను రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చారని,ఇచ్చిన హామీని నేటికి అమలు చేయలేదని ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి బందెలా రవి కుమార్ అన్నారు. చీరాల మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులు ధర్నా నిర్వహించారు. బందెలా రవి కుమార్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కరోనా సమయంలో పారిశుధ్య కార్మికులు చేసిన సేవలు మరువలేనివన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టకు ముందు అధికారంలోకొస్తే పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చారని అయితే నేడు అధికారం చేపట్టి నాలుగేళ్లు పూర్తయిన కార్మికుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తుందన్నారు. పట్టణాలను గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ కార్మికులు నిత్యం శ్రమిస్తారని ముఖ్యంగా ఆరోగ్యం సైతం పక్కనపెట్టి మురికివాడలో ప్రతిరోజు విధిగా కార్మికులు పనిచేస్తారని గుర్తు చేశారు. కార్మికుల విషయంలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ నెరవేర్చాలని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోటి దాసు, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు అచ్చుతుని బాబురావు, సీపీఎం నాయకులు నలతోటి బాబురావు జిల్లా నాయకులు మాల్యాద్రి, ఏబు, మేరమ్మ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-పామూరు : అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని కనిగిరి శాసన సభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ ను 3000 రూపాయలకు పెంచి దేశంలోని అన్ని రాష్ట్రాలకు సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదర్శంగా నిలిచారని మధుసూదన్ యాదవ్ తెలిపారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి ఓటు రూపేనా ఋణం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఓట్లేసి నన్ను గెలిపిస్తే జగన్మోహన్ రెడ్డి తప్పకుండా ముఖ్య మంత్రి అవుతాడని ప్రజా సంక్షేమమును రెండింతలు చేసి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిసా ్తరన్నారు. వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుసేన్ రెడ్డి మూడు సార్లు ముఖ్య మంత్రిగా వెలగబెట్టిన చంద్రబాబు నాయుడు ప్రజలకు చేసిన మేలు ఏమిటో బుక్లెట్ రూపంలో ప్రజలకు అందజేసి ఓట్లు అడగాలని ఎద్దేవాచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి, జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, స్థానిక సర్పంచ్ అల్లూరి రాగమ్మ, మండల యువజన అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, కోఆప్షన్ సభ్యులు షేక్ కాజా నాయబ్ రసూల్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, ఏఎంసి వైస్ షేక్ చాంద్ బాషా, విజయ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీలు గోవింద మ్మ, ఆకు పాటి వెంకటేష్, అబ్దుల్ ఎంపీడీవో వి శ్రీనివాసులు, పంచా యతీ కార్యదర్శి వి బ్రహ్మానంద రెడ్డి పాల్గొన్నారు.

ఆరోగ్య శ్రీ అభ కార్డుల పంపిణీ

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలంలోని త్రిపురాంతకం గ్రామ సచివాలయం 1,2 లో ఆరోగ్య శ్రీ, అభా కార్డుల పంపి ణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం త్రిపురాంతకం సర్పంచ్ పొన్న వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య. అతిథిగా పాల్గొన్న మాజీ యంపిపి ఆళ్ళ ఆంజనేయరెడ్డి అభ, ఆరోగ్య శ్రీ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఉప సర్పంచ్ ఆళ్ళ కృష్ణారెడ్డి మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి మన నియోజక వర్గానికి కేటాయించిన తాటిపర్తి చంద్రశేఖర్‌ను ఆదరించాలని అన్నారు. ఈకార్యక్రమంలో త్రిపురాంతకం వైసిపి నాయకులు మోహన్ దాస్,ప్రసాద్,కంకణలపల్లి సర్పంచ్ కొండయ్య, హెల్త్ వర్కర్ అభిద వెల్ఫేర్ కనకయ్య,ఆశాలు,వాలంటీర్లు పాల్గొన్నారు.

చంద్రబాబు సభకు తరలి వెళ్ళిన రాళ్లపల్లి ప్రజలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా కనిగిరి నుండి ఎన్నికల శంఖారావం పూరిస్తున్నందున రాళ్లపల్లికి చెందిన మండల తెలుగు రైతు అధ్యక్షులు మినీగా కాశయ్య ఆ గ్రామ ప్రజలతో కలిసి భారీగా సభకు వాహనాలలో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా కనిగిరి నుండి ఎన్నికల శంఖారావం పూరిస్తున్నందున గుడిపాటి పల్లి ,వేన్నవారిపల్లి తెలుగుదేశం మండల ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్, క్లస్టర్ ఇంచార్జ్ వేన్నా రమణారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు గోన బర్నా ఆ గ్రామ ప్రజలతో కలిసి భారీగా సభకు వాహనాలలో బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

మరపగుంట్లలో ...

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా కనిగిరి నుండి ఎన్నికల శంఖారావం పూరిస్తున్నందున మరకగుంట్ల నుండి మండల అధ్యక్షులు వెంకటరెడ్డి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు ఆ గ్రామ ప్రజలు, మహిళలతో కలిసి భారీగా సభకు వాహనాలలో బయలుదేరి వెళ్ళారు. తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

రా కదలిరా ఎన్నికల శంఖారావానికి తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర-తాళ్లూరు : తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రా కదలిరా ఎన్నికల శంఖారావానికి తాళ్లూరు తెలుగు తమ్ముళ్లు శుక్రవారం తరలి వెళ్లారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి టీడీపీ నాయకులు మండల టీడీపీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబులరెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యవర్గ కార్యదర్శి మానం రమేష్ బాబు, మండల మాజీ అధ్యక్షులు ఎస్ కొండారెడ్డి తదితరుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కనిగిరి తరలి వెళ్లారు. అదేవిధంగా నాగంబొట్ల వారి పాలెం గ్రామానికి చెందిన మండల బీసీ సెల్ అధ్యక్షులు పిన్నిక రమేష్ ,సీనియర్ నాయకులు పాశం సూరిబాబు, వేది కోల నరసింహారెడ్డి, దర్శి అసెంబ్లీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు రావినూతల పరిశుద్ధరావు ఆధ్వర్యంలో గ్రామం నుండి 150 మందికి పైగా నాయకులు కనిగిరి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గ నాయకులు కే ఏసోబు, బొజ్జ ఏసోబు, రావినూతల ఏసు, గర్నెపూడి ఏసురత్నం, కే దావీదు, దేవిడ్, మోషే, అశోకు, విజయ్, పేరయ్య, జాను, కాంతారావు, ఇస్సాకు, అరుణ్ తదితరులు కనిగిరి తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.

కనిగిరి తరలిన వెళ్ళిన వెదుళ్ళ చెరువు వాసులు

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా కనిగిరి నుండి ఎన్నికల శంఖారావం పూరిస్తున్నందున కంకణంపాడు, వెలిగండ్ల తెలుగుదేశం మాజీ మండల అధ్యక్షులు శ్యామల కాశిరెడ్డి ఆ గ్రామ ప్రజలతో కలిసి భారీగా సభకు వాహనాలలో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బీరం వెంకటేశ్వర్ రెడ్డి, శ్రేష్ట ఫౌండేషన్ అధ్యక్షులు తగరం ఇమ్మానియేల్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు సభకు తరలిన గన్నవరం టీడీపీ కార్యకర్తలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా కనిగిరి నుండి ఎన్నికల శంఖారావం పూరిస్తున్నందున కంకణంపాడు, వెలిగండ్లలకు చెందిన చందా బాలకాశిరెడ్డి ఆ గ్రామ ప్రజలతో కలిసి భారీగా సభకు వాహనాలలో బయ లుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

28 మద్యం సీసాలు స్వాధీనం

విశాలాంధ్ర-మర్రిపూడి : మండలంలోని కాకర్ల గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వెంకట్రావు ఇంటిలో 28 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు మరిపూడి ఎస్సై శివ బసవరాజు తెలిపారు. గ్రామంలో అక్రమంగా మద్య విక్రయిస్తున్నారని సమాచారం అందడంతో సిబ్బందితోపాటు ఆకస్మికంగా దాడి చేసి ఇంటిలో ఉన్న 28 బాటిల్స్ ను స్వాధీనం చేసుకున్నట్లు వెంకట్రావు పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచయం ఉన్నట్లు ఆయన తెలిపారు.

వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

విశాలాంధ్ర-మర్రిపూడి : పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించి పశు సంపదను కాపాడు కోవాలని జిల్లా పశు వైద్య సంచాలకులు డాక్టర్ బేబీ రాణి అన్నారు. మండలంలోని గుళ్ళ సముద్రం గ్రామంలో జరిగిన వ్యాక్సిజన్ కార్యక్ర మంలో ఆమె ఆకస్మిక తనిఖీ నిర్వహించి తదనంతరం పసుపు పోషకులతో మాట్లాడుతూ పశుపోషకులు అందరూ తమ పశువుల గేదెలు గొర్రెలు మేకలు తెల్లజాతి పశువులకు, గాలికుంటు వ్యాధి రాకుండా అడ్డుకొని వాక్సినేషన్ వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మర్రిపూడి మండల పశు వైద్యాధికారి పాల్గొన్నారు.

పెంచిన పింఛన్ పంపిణీ

విశాలాంధ్ర-తాళ్లూరు : సీఎం జగన్ మోహన్ రెడ్డి నూతన సంవత్సరం 2024 జనవరి నుండి 3000 రూపాయల వరకు పెంచిన పెన్షన్ ను మండలంలోని మల్కాపురం గ్రామ సర్పంచ్ షేక్ కాలేశావలి శుక్రవారం పంపిణీ చేశారు. .ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు, పెన్షన్ దారులు పాల్గొన్నారు.

పంట నమోదుతో రైతులకు లబ్ధి

ఏవో బి.ప్రసాద్‌రావు

విశాలాంధ్ర-తాళ్లూరు : పంట నమోదు చేయించుకోవడం వల్ల రైతులకు లబ్ధి చేకూరుతుందని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్‌రావు అన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా శుక్రవారం ఆయన మండలంలోని విఠలాపురం గ్రామంలో గ్రామీణ వ్యవసాయ సలహా మండలి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రైతులు 2023 -24 ఆర్థిక సంవత్సరంలో రబీ సీజన్లో భాగంగా తాము వేసుకున్న పంటల వివరాలను ఈ క్రాప్ యాప్ ద్వారా నమోదు చేయించుకోవాలని ఆయన తెలిపారు. అదేవిధంగా రైతులు ఈ కేవైసీ ని కూడా త్వరితగతను పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. రైతులు ఓటిపి లేక వేలు ముద్రల ద్వారా ఈ కేవైసీ ని నూరు శాతం పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ పంట నమోదు, ఈ కేవైసీ కార్యక్రమాలను గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు సమన్వయంతో వ్యవహరించి పూర్తి చేయాలని ఆయన కోరారు. వ్యవసాయదారులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని పంట నమోదు చేసుకోవడం వల్ల ప్రభుత్వం నుండి లభించే అన్ని రకాల లబ్ధి పొందవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి సుజాత, గ్రామ వ్యవసాయ సహాయకులు అశోక్, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ మార్టిన్ లూథర్, సలహా మండలి నాయకులు, సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

కోవిలంపాడులో 'స్వచ్ఛభారత్'

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సీఎస్ పురం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో జాతీయ సేవాపథకంలో భాగంగా రెండొవరోజు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ సున్నా త్రిమూర్తులు, ఉద్యాన కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్లు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా డీన్స్ మాట్లాడుతూ జాతీయ సేవా పథకంలో భాగంగా వ్యవసాయ కళాశాలలో నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని గ్రామంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఎన్.ఎస్. ఎస్ ఇంచార్జి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్ జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ సున్నా త్రిమూర్తులు, ఉద్యాన కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కోతులు, కుక్కల బెడద వదిలించరూ...

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్ పి. ఇమ్రాన్‌ఖాన్ అధ్యక్షతన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీలో తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలపై గ్రామస్తులు మాట్లాడారు. ప్రధానంగా కోతులు, కుక్కలు విపరీతంగా పెరిగి చిన్నారులు, పిల్లలు, వృద్ధులు బయటికి రాలేని దుస్థితి నెలకొందని, వాటి భారిన పడి పలువురు తీవ్రంగా గాయ పడుతున్నారని, వెంటనే వాటిని నివారించాలని సమావేశంలో కోరారు. స్పందించిన కార్యదర్శి క్రిష్ణమూర్తి మాట్లాడుతూ అటవీశాఖ అనుమతులకై దరఖాస్తు చేశామని, అనుమతులు రాగానే వాటిని నివారిస్తామని తెలిపారు. అనంతరం ఎంఈఓ ఎన్.సాంబశివరావు, జడ్పీ హెచ్ఎం రామాంజనేయులును ప్రజాప్రతి నిధులు శాలువలతో సన్మానించారు. కోఆప్షన్ సభ్యులు షేక్. గఫార్, ఏఎంసీ డైరెక్టర్ షేక్.రసూల్‌బాషా, ఎంపీటీసీలు గుంటు అమ్మాజీ అజయ్, లక్ష్మీ నగేష్, వెంకటసుబ్బయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమం పేరుతో రాష్ట్రంలో విధ్వంసం

- చంద్రబాబుతోనే బీసీల సంక్షేమం
- దోపిడీ రాజ్యంపై ప్రజల ఆగ్రహం
-ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

విశాలాంధ్ర -రేపల్లె : రాష్ట్రంలో ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ ప్రజల ఆగ్రహానికి గురైయ్యారని శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి విధ్వంసం సృష్టిస్తున్నారన్నారు. పరదాల మాటున ప్రజల్లోకి వెళుతున్న ముఖ్యమంత్రిని నేడు ప్రజలే తరిమి కొట్టే పరిస్థితులు వచ్చాయన్నారు. రాష్ట్రంలో దోపిడీకి తెరలేపి దాచుకోవడం, దోచుకోవడం తప్ప అభివృద్ధి చేయలేదన్నారు. ఎన్నికల సమయంలో వైసీపీ ప్రభుత్వం 730 హామీలను ఇచ్చి 15 శాతం కూడా అమలు చేయలేదని విమర్శించారు. గత ప్రభుత్వాలు అమలు చేసిన పథకాల పేర్లను మార్చి వాటికి అనేక అడ్డంకులను చూపించి అర్హులకు పథకాలు అందకుండా చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. బీసీలకు రాజకీయ సముచితస్థానం కల్పించింది టీడీపి అన్నారు. గతంలో 34 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 24 శాతానికి కుదించి సుమారు 16000 రాజకీయ పదవులకు బీసీలను దూరం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి దే అన్నారు. తెలుగుదేశం పాలనలో 150 పథకాల ద్వారా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో 56 కార్పొరేషన్ లను ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఒక్కరికి లబ్ధి చేకూర్చలేదని విమర్శించారు.

ప్రభుత్వ ఉద్యోగులు రోడ్డెక్కారని, అంగన్వాడీలు, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, సర్వ శిక్ష అభియాన్ వివిధ వర్గాలకు చెందిన ప్రజలు తమ హామీలను అమలు చేయాలని ఆందోళన చేపట్టటం ప్రభుత్వ చేతగాని పాలన తీరుకు నిదర్శనం అన్నారు. అంగన్వాడీల న్యాయమైన హామీలను అమలు చేయకుండా బెదిరించాలని చూడటం అవివేకం అన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు 2018 జూలైలోనే అంగన్వాడీలకు 10,500 వేతనం ఇచ్చారని గుర్తు చేశారు. పార్టీలోకి వచ్చే వారికి సమిష్టి స్థానం ఉంటుందన్నారు. అందరి సహకారంతో మరోసారి తీర ప్రాంతంను అభివృద్ధి పథంలో పరుగు పెట్టిస్తామని అన్నారు.

బస్సు ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - బాపట్ల : ఇటీవల విజయవాడ ఆర్టీసీ బస్టాండ్ లో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు రూ.20 లక్షల నగదును మంజూరు చేస్తూ రాష్ట్ర సీఎం కార్యాలయం నుంచి ఉత్తర్వులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులకు గురువారం చెక్కు రూపంలో నగదును కలెక్టర్ అందజేశారు. చీరాలకు చెందిన మౌటాని కుమారి(45) మృతి చెందగా ఆమె కుమారుడు మౌటాని కిషోర్ బాబుకు రూ.10 లక్షల,అలాగే జె పంగులూరు మండలానికి చెందిన ఏడు నెలల కాటీ అహన్ అలియాస్ చెర్రీ మృతి చెందగా తల్లి ఝాన్సీ రాణికి రూ.10 లక్షల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో కె.గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

విశాలాంధ్ర - కర్లపాలెం : పాడు పడిపోయిన ప్రభుత్వ పాఠశాలలను నాడు నేడు అనే పథకం ద్వారా ప్రక్షాళన చేసి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని గణపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ కాగిత మోజేస్ తెలిపారు.గణపవరం ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థులకు అందజేసిన ఉచిత ట్యాబ్‌లు, జగనన్న విద్యా జ్యోతి పుస్తకం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో రూ.63 లక్షలతో నాడు నేడు పథకాన్ని చేపట్టి ఎంతో అద్భుతంగా అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు ట్యాబ్లు విద్యాజ్యోతి పుస్తకాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు టి కొండలు, ఏడుకొండలు,భాస్కర్, ఆదినారాయణ, విజయ్ భాస్కర్, పీఈటి కోటేశ్వరమ్మ,బాపూజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్పత్తులను ఆదరించాలి: ఎమ్మెల్యే కరణం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల మునిసిపాలిటీ పరిధి బస్టాండ్ సెంటర్ లో మెప్మా సిబ్బంది ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెప్మా సిబ్బంది తయారు చేసిన ఉత్పత్తులను, విక్రయిస్తున్న నాణ్యమైన వస్తువులను కొనుగోలు చేసి, ప్రజలు ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణ అధ్యక్షులు కొండ్రు బాబ్జీ, మునిసిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, కట్టా రాము, మునిసిపల్ కౌన్సిలర్లు, మెప్మా సీఎంఎం సుబ్రహ్మణ్యం, సిఓలు, ఆర్పీలు పాల్గొన్నారు.

మహిళలను లక్షాధికారులను చేయటమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - కర్లపాలెం : మహిళలను లక్షాధికారులను చేయటమే ప్రభుత్వ లక్ష్యమని డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి.హెచ్ కృష్ణ అన్నారు. స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాల యంలో వి.ఓ.ఏ, సి.ఆర్.పిలకు మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సెర్ప్ సౌజన్యంతో లఖుపతి దిది (లక్షాధికారిమహిళ) శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పీడీ కృష్ణ మాట్లాడుతూ ప్రధాని మోడీ ఎర్రకోట ప్రసంగంలో రెండు కోట్ల మంది మహిళలను లక్షాదికారులుగా చేస్తామని ప్రకటించారని అందులో భాగంగా ప్రతి కుటుంబం సంవత్సరానికి లక్ష రూపాయలు మిగులు ఆదాయం కల్పించాలనే ఉద్దేశ్యంతో ఆర్థికంగా, మానవాభివృద్ధి, సామాజికంగా వెనుకబడిన వారిని గుర్తించాలన్నారు. వై.ఎస్.ఆర్ క్రాంతిపదం నుండి దత్తత తీసుకొని ప్రధాన జీవనోపాధులైన వ్యవసాయ వ్యవసాయేతర లబ్ధిదారుల భాగస్వామ్యంతో గుర్తించి శిక్షణలు ఇవ్వనున్నట్లు తెలిపారు. సమన్వయకర్త ఏపీఎం ఎన్. శ్రీనివాసులురెడ్డి మండలా సమాఖ్య అధ్యక్షురాలు ధనలక్ష్మి, జిల్లా సోషల్ సెక్యూరిటీ ఏ.పి.ఎమ్ రాజారావు, జిల్లా శ్రీనిధి ఏ.జి.ఎం కె.నాగబాబు, శ్రీనిధి మేనేజర్ కామేశ్వరి, సి.సిలులక్ష్మి సోమేశ్వరి ,శివకోటేశ్వరరావు,లక్ష్మిలు పాల్గొన్నారు.

జిల్లాలో 429 మందికి జగనన్న చేదోడు

విశాలాంధ్ర - బాపట్ల : నవరత్నాలు సంక్షేమ పథకాలకు అర్హత ఉండి లబ్ధి పొందలేని వారందరికీ ప్రభుత్వం మరో అవకాశం కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ చెప్పారు. స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన సమావేశంలో జిల్లా కలెక్టర్ రంజిత బాషా చేతుల మీదుగా నగదు పంపిణీ చేశారు. ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాలు అందలేని వారందరిని గుర్తించే కార్యక్రమం ఏడాదికి రెండు పర్యాయాలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే వైయస్సార్ నేతన్న నేస్తం పథకం కింద 35 మందికి, ఈ బీసీ నేస్తం కింద 218 మందికి, జగనన్న అమ్మఒడి కింద 1,127మందికి, వైఎస్ఆర్ మత్స్యకార భరోసా కింద 120మందికి, వైఎస్సార్ కాపు నేస్తం కింద 37మందికి, వైఎస్సార్ వాహన మిత్ర కింద 56మందికి, వైఎస్ఆర్ కళ్యాణమస్తు, షాది తోఫా కింద 36మందికి నగదు మంజూరైందన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,050 మందికిగాను రూ 3.01 కోట్ల నగదు విడుదలయ్యిందన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సిహెచ్ కృష్ణ, డిఎల్‌డిఓ సువార్త, డిఆర్‌డిఏ అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులకు సన్మానం

విశాలాంధ్ర-సింగరాయకొండ : ఎస్సై జాబ్‌కి ఎంపికైన పిఎంన్ సీఏకళాశాల పూర్వ విద్యార్థులను శుక్రవారం పిఎన్ సీఏ కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ప్రిన్సిపాల్ డి. నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ గీతా రాణి మాట్లాడుతూ కష్టపడి చదివి ఎస్సై ఉద్యోగం సంపాదించిన విద్యార్థులను అభినందించారు. సభలో విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఇప్పటినుండి ప్రణాళికా బద్ధంగా చదివితే అందరూ ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. కళాశాల చైర్మన్ పి శ్రీనివాసరావు మాట్లాడుతూ నేడు జాబ్ సంపాదించిన వీరందరూ విద్యార్థులుగా కళాశాలలో క్రమశిక్షణ, వినయ విధేయతలతో చదువుకున్న నేపద్యాన్ని ప్రశంసించారు. సబ్ ఇన్స్పెక్టర్ సెలెక్ట్ అయిన పూర్వ విద్యార్థులలో శానంపూడి గ్రామానికి చెందిన చింతలపూడి గోవర్ధన్ (సివిల్ ఎస్ఐ పోలినేనిపాలెంకు చెందిన నేలకూరి ఏడుకొండలు (ఏఆర్ ఎస్ఐ) కందుకూరికి చెందిన జక్కుల శ్రావణ్ (ఏ ఆర్ఎస్ ఐ) అలానే నర్రవాని పాలెంకు చెందిన. కె శ్రీనివాసులు (రైల్వే) ఉద్యోగాలు పొందిన విద్యార్థులు మాట్లాడుతూ మేము ఈ స్థాయికి రావడానికి పడిన కష్టాలు, ఎదుర్కొన్న సవాళ్లు,.... కాంపిటేటివ్‌గా పోరాడిన తీరును వివరించే క్రమంలో విద్యార్థులు చాలా మంది ఉద్వేగానికి గురై కన్నీరు కార్చడంతో సభ మొత్తం దుఃఖం ఆవరించింది. అనంతరం యాజమాన్యం, స్టాఫ్ మరియు విద్యార్థులు ఆ నలుగురిని ఘనంగా ...మేల వాయిద్యాల మధ్య సన్మానించడం జరిగింది. ఇంత గొప్పగా సన్మానించిన యాజమాన్యం స్టాఫ్ , విద్యార్థులకు సన్మాన గ్రహీతలు ధన్యవాదాలు తెలిపారు.

25వ రోజుకు చేరిన అంగన్వాడీల ఆందోళన

విశాలాంధ్ర - వేమూరు : వేమూరులో అంగన్వాడీలు చేస్తున్న ఆందోళన శుక్రవారం 25 వ రోజుకు చేరింది. వేమూరు సచివాలయం వద్ద మహాత్మా గాంధీ విగ్రహం ముందు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో లక్ష మందికి పైగా అంగన్వాడీలు 25 రోజులుగా కనీసవేతనాలు, గ్రాట్యూటీ కోసం సమ్మె చేస్తున్నా ఈ ప్రభుత్వంకు చీమ కుట్టినట్టు లేదని, కనీస స్పందన లేక పోవటం సిగ్గు చేటన్నారు. అంగన్వాడీ అమ్మలకు కష్టం వస్తే పట్టించుకోని కొడుకు జగన్‌మోహన్ రెడ్డి మాత్రమేనన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటీ పడి నిత్యావసర రేట్లు అనేక రెట్లు పెరిగన నేపథ్యంలో వారి కోర్కెలు అత్యంత న్యాయమైనవన్నారు. బెదిరింపులు, కక్ష సాధింపులు మాని,చర్చలు జరిపి వారి సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. అడగకుండానే ఎంతో మందికి ఎన్నో ఇస్తున్న ముఖ్యమంత్రి ప్రతి పక్షం లో ఉన్నప్పుడు ఇచ్చిన మాట అమలు జరుప మంటే ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు . అంగన్వాడీలు సాధారణంగా పట్టు పట్టరనీ పట్టు పట్టారంటే సాధించే వరకు వదలరని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి వేతనాలు పెంచి ఇచ్చిన మాట నిలబెట్టు కోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు. ఎం.బసవమ్మ పద్మావతి,అన్నపూర్ణ రెబ్బమ్మ, సరోజినీ సి.హెచ్. భార్గవి,తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల అవగాహన కార్యక్రమాలకు నిధులు ఇవ్వని రాష్ట్ర ప్రభుత్వం

విశాలాంధ్ర-ఒంగోలు: భారతీయ ఎన్నికల సంఘం 2009 నుండి ఓటర్ల అవగాహన కోసం స్వీప్ అనే చైతన్య కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నా ఆంధ్రప్రదేశ్లో ఇప్పటివరకు ఓటర్లను జాగృతలను చేయటానికి జిల్లా కలెక్టర్లకు ఎలాంటి నిధులు ఇవ్వకపోవడం దురదృష్టకరమని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ జాయింట్ సెక్రటరీ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి పేర్కొన్నారు.ఈ నెల 5వ తేదీన ఒంగోలులోని సిపిఐ కార్యాలయ హాలులో జరిగిన మీడియా సమావేశంలో వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర చైర్మన్ మావులూరి నాగేశ్వరరావు, ఒంగోలు సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొల్లా మధు,రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ,సుపరిపాలన వేదిక మాజీ అధ్యక్షులు సుంకర సాయిబాబులతో పాటు ప్రసంగించారు.ఈ సందర్భంగా వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ జనవరి 12 వరకు ఓటర్ల నమోదు కార్యక్రమం జరుగుతుందని జనవరి 22న ఓటర్ల జాబితా విడుదలవుతుందని అప్పటికి ఓటు రాని వారు 15 రోజుల లోపల జిల్లా కలెక్టర్ కు లేదా ఆన్లైన్లో ఓటు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

సమ్మెలోకి దర్శి మున్సిపల్ పారిశుధ్య కార్మికులు

మద్దతుగా నిలిచిన ఏఐటీయూసీ

విశాలాంధ్ర-దర్శి : రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ కార్మికులు సమ్మెబాట పట్టారు. ఈ క్రమంలో దర్శిలోని మున్సిపల్ కార్మికులందరూ గురువారం నుంచి విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. ఈసందర్భంగా దర్శి నియోజకవర్గ సిపిఐ పార్టీ కార్యదర్శి మాడపాకుల రమేష్ బాబు, దర్శి ఏరియా సిపిఎం పార్టీ కార్యదర్శి తాండవ రంగా రావులు మద్దతు ప్రకటించి వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నెల రోజులు ముందుగానే ప్రభుత్వానికి వినతి పత్రం అందజేసిన ఈ ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేదని వారు తెలిపారు. ప్రధానంగా ఈ సమ్మె యొక్క డిమాండ్స్ మున్సిపల్ రంగంలో ఔట్‌సోర్సింగ్ లో పనిచేయుచున్న పారిశుధ్య ఇంజనీరింగ్ విభాగాలలో కార్మికులను కార్మికులను, డ్రైవర్లను స్కీమ్‌ల్సను పర్మినెంట్ చేయాలని ఔట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ పారిశుధ్య , ఇంజనీరింగ్ కార్మికుల జీపిఎస్ ఖాతాలు సాంకేతిక సమస్యలు అంటూ ప్రభుత్వం వాయిదా వేయడం సమంజసం కాదని వెంటనే ఖాతాలను తెరవాలని వారు కోరారు వారి. పర్మినెంట్ కార్మికులకు 2021 నుంచి పెండింగ్‌లో ఉన్న సరెండర్ సెలవులు యకాష్మెంట్ కార్మికుల ఖాతాలో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 30ని సవరించి నాటి కార్మిక శాఖ ఇచ్చిన నివేదిక ఆధారంగా స్కిల్, సెమి స్కిల్ , హైస్కూల్ వేతనాలు చెల్లించాలని వారు కోరారు. ఇంకా కొన్ని డిమాండ్లతోటి రాష్ట్రవ్యాప్తంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులు సమ్మె నిర్వహిస్తున్నామని మా డిమాండ్లు నెరవేర్చకపోతే రాష్ట్ర ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని వారు హెచ్చరించారు. ఈ సమ్మెకు ఏఐటీయూసీ దర్శి నియోజకవర్గం ఉపాధ్యక్షుడు జూపల్లి కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సమ్మెకు మద్దతు తెలిపిన వారిలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోట శెట్టి హనుమంతరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాసపూడి కరుణా నిధి ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల సంఘం అధ్యక్షులు ఇత్తడి మూడవ పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి ఇర్మియా, సహాయ దారులు ఇత్తడి ప్రభాకర్ దావీదు పెద్ద పుల్లయ్య కార్మికులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పుస్తకాలయాన్ని ప్రారంభించిన కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-దర్శి : విశాలాంధ్ర సంచార పుస్తకాలయాన్ని స్థానిక సాయి నర్సింగ్ హోమ్ డాక్టర్ ఎంబి కృష్ణారెడ్డి ధూన్సీ ఇరువురు రిబ్బన్ కట్ చేసి విశాలాంధ్ర సంచార పుస్తకాలయ వాహనాన్ని ప్రారంభించారు. అనంతరం దర్శి నియోజకవర్గం సిపిఐ నాయకులు డాక్టర్‌కు శాలువా కప్పి పుస్తకాన్ని బహుమతిగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాలాంధ్ర సంచార పుస్తకాలయం వాహనంలో ప్రపంచవ్యాప్తంగా మేధోశక్తి పెంపొందించేందుకు పలు రకాల పుస్తకాలు ఉన్నాయని అన్ని రకాల పుస్తకాలు ఇక్కడ తక్కువ రేట్లకు తీసుకోవచ్చని ఆయన తెలిపారు. మహిళలకు సంబంధించిన మేధస్సుకు ,విద్యార్థులకు,పసిపిల్లలకు సంబంధిన పుస్తకాలు ఈ విశాలాంధ్రలో దొరుకుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గం సిపిఐ పార్టీ సహకార దర్శి కోటం శెట్టి హనుమంతరావు, పట్టణ కార్యదర్శి జూపల్లి కోటేశ్వరావు, సంఘ సేవకుడు జివిరత్నం, ఆర్ కరుణానిధి,ప్రకృతి వైద్యా నిపులు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

కలెక్టర్ పి.రంజిత్ బాషా

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియను నిర్వహించడానికి సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా నోడల్ ఆఫీసర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని ఆయన ఛాంబర్‌లో ఎన్నికల ప్రక్రియపై నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసులకు ఇచ్చిన భాధ్యతలు తెలుసుకొని ఎన్నికల సంఘం నిబంధన మేరకు పనిచేయాలని సూచించారు. జిల్లాలో ఎన్నికలు నిర్వహించడానికి కేటాయించిన నోడల్ ఆఫీసర్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ చెప్పారు. ఎన్నికలు నిర్వహించడానికి అవసరమైన మ్యాన్ పవర్ డి.ఆర్.ఓ చూడాలన్నారు. ఎన్నికలు నిర్వహించడానికి అవసరమైన పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ అదనపు ఎస్పీ మహేష్, ఆర్ అండ్ బి ఎస్. సి శ్రీనివాస్, గనుల శాఖ ఎ డి రాజేష్ కుమార్, డి.ఎఫ్. ఓ మాధవ నాయుడు, మత్స్య శాఖ ఎ.డి సైదా, ఎ.పి.ఎం.ఐ.పి ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణ పాల్గొన్నారు.

ఘనంగా ఈశ్వరి మహాదేవి ఆరాధన

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక ఆనంద ఆశ్రమంలో ఆలయ ధర్మకర్త భైరవానంద స్వామి ఆధ్వర్యంలో శ్రీ ఈశ్వరీ మహాదేవి ఆరాధన మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచి సుప్రభాత సేవ, పంచామృతాభిషేకాలు, అష్టోత్తర నామావళి, సహస్ర నామావళి, కుంకుమ పూజలు, నైవేద్యాలు సమర్పించారు. సామూహిక హారతులిచ్చి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకుని అమ్మవారికి కానుకలు సమర్పించారు. వచ్చిన భక్తులకు భైరవానంద స్వామి అన్నదానం చేశారు.

మున్సిపల్ కార్మికుల అర్ధనగ్న నిరసన

విశాలాంధ్ర-కనిగిరి : ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కనిగిరి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ, సిఐటియు యూనియన్లు కార్మికులు అర్ధ నగ్న ప్రదర్శన చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కనిగిరి నియోజ కవర్గ అధ్యక్షుడు గుజ్జుల బాలిరెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పారిశుధ్య ఇంజనీరింగ్ కార్యాలయంలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ కార్మికుల శ్రమను గుర్తించి తక్షణమే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వటానికి ప్రభుత్వం సుముఖంగా లేదన్నారు. మూలవేతన మిస్త్రే భారం పడుతుందని చెప్పి విపత్తులలో ప్రాణాలు తగించి పనిచేస్తున్నటు వంటి కార్మికులలను పర్మినెంట్ చేయకుండా అన్యాయం చేయడం తగదు అన్నారు. నిరసన ప్రదర్శన కనిగిరి మున్సిపాలిటీ నుంచి ఎమ్మెస్సార్ రోడ్ చర్చి సెంటర్ ఒంగోలు బస్టాండ్ వరకు భారీగా సాగింది. ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాసర్, కిరణ్, ఆలూరి కోటయ్య, అశోక్, మస్తాన్, రవి, తాజుద్దీన్, మధు, మస్తాన్ వలి, ఐజక్, శామ్యూలే , సుబ్రహ్మణ్యం, ఖాసిం పీరా, చంద్రమోహన్, యేసు బాబు, మూర్తి, ఇమాంహుస్సేన్, పవన్ లు పాల్గొన్నారు.

పెద్దదోర్నాలలో ఫ్రైడే డ్రై డే

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : సికిల్ సెల్ అనీమియా ఎలిమినేషన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని పెద్ద దోర్నాల గ్రామం నందలి సుందరయ్య కాలనీలో జరుగుతున్న స్క్రీనింగ్ పరీక్షలను సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.రాహుల్ శుక్రవారం పరిశీలించటం జరిగింది. ఈ సందర్భంగా ఎ.యస్. యంలకు గిరిజన ప్రాంతాల్లో ఉన్న 40 సంవత్సరాలు పై బడిన గిరిజనుల అందరికీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని సుచించటం జరిగినది. స్క్రీనింగ్‌లో మరియు ఆన్‌లైన్‌లో ఉన్న ఇబ్బందులను పరిశీలించి,సూచనలు ఇవ్వటం జరిగింది. సుందరయ్య కాలనీలో జరుగుతున్న ఫ్రై డే డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్.యం.యాగ్నిక్, డాక్టర్. ఆర్.ప్రశాంతి, డాక్టర్. ఎ.శంకర్‌రెడ్డి, సిహెచ్. ఓ పి. మంత్రు నాయక్,సబ్ యూనిట్ ఆఫీసర్, రమేష్‌బాబు, సూపర్ వైజర్లు, సత్య నారాయణరెడ్డి, ఇజ్రాయేల్, హెల్త్ అసిస్టెంట్‌లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రేషన్ షాపులు తనిఖీ

విశాలాంధ్ర - యద్దనపూడి : పేదలకు అందవలసిన రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచినందున యద్దనపూడి మండలంలో రేషన్ షాపులపై ఎన్ఫోర్స్మెంట్ డిటి ఓంకార్ తనిఖీలు నిర్వహించారు. పెద్ద జాగర్లమూడి గ్రామంలో షాపు నెంబర్ 23లో 30 బస్తాలు వ్యత్యాసం, రేషన్ వాహనం నెంబర్ 4లో వ్యత్యాసం వ్యత్యాసం ఉన్నట్టు గుర్తించిన అధికారులు డీలర్ పై 6ఏ కేసు నమోదు చేసి సరుకులు స్వాధీనం చేసుకొని స్థానిక వీఆర్వో కాలేషా వలి అప్పగించారు . ఈ కార్యక్రమంలో అధికారులు ఎస్సై సురేష్, కిషోర్ కుమార్ , అబ్రహం, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర- టంగుటూరు: అంగన్‌వాడీల సమ్మె 25వ రోజుకు చేరుకుంది. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలో భాగంగా టంగుటూరు అంగన్‌వాడీ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కెవిపియస్ నాయకులు మోజెస్ మాట్లాడుతూ ఐసిడియస్‌కు నిధులు పెంచి బలోపేతం చేయాలని, లబ్ధిదారులకు మంచి పౌష్టికాహారం అందించాలని అన్నారు. 25రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీల ప్రధాన డిమాండ్లు కనీస వేతన చట్టం అమలుచేసి, రిటైర్డ్ బెన్ఫిట్స్ 5లక్షలు ఇవ్వాలని, ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు. లేనిచో ప్రజలు, ప్రజాసంఘాల సహకారంతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసామని ప్రభుత్వానికి హెచ్చరికచేసారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు బి.శేషమ్మ, పి.క్రాంతి, సుభాషిణి, పచ్చవ శ్రీదేవి, కె.హేమలత, బి.జ్యోతి,వై.విజయ, రత్నకుమారి,లలిత,ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

విశాలాంధ్ర-కంభం : కంభం మండలం జిల్లా పరిషత్ హైస్కూల్, జంగంగుంట్ల నందు విద్యార్థిని, విద్యార్థులకు ట్యాబులు, ఇంగ్లీష్, మాథ్స్ స్టడీ మెటీరియల్ పంపిణీ, శుక్రవారం పాఠశాల నందు 8 వ తరగతి విద్యార్థి, విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చినటువంటి ట్యాబు లను అందరికి పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ సుజాత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కోటయ్య పాల్గొన్నారు. జంగంగుంట్ల నివాసి అమెరికాలో సాఫ్ట్ వేర్‌గా పనిచేస్తున్న నేమిలదిన్నె. రంగారెడ్డి మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు 10000,7500,5000 నగదుగా ఇస్తానని తెలిపారు.